## 1. ఆంధ్రప్రదేశ్ ఉనికి - క్షేత్రియ అమరిక

**Q31. తెలంగాణా రాష్ట్రం విడిపోవడం వల్ల ఏ రాష్ట్రముతో సరిహద్దును ఆంధ్రప్రదేశ్ కోల్పోయింది?**

(a) ఒడిస్సా

(b) మహారాష్ట్ర

(c) కర్ణాటక

(d) తమిళనాడు

**Q32. పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలపడం వల్ల తెలంగాణా రాష్ట్రం ఏ రాష్ట్ర సరిహద్దుని కోల్పోయింది?**

(a) ఒడిస్సా

(b) తమిళనాడు

(c) 1 మరియు 2 రెండూ

(d) పైవేవి కాదు

**Q33. ఆంధ్రప్రదేశ్ లో ఏ జిల్లా ఇతర రాష్ట్రములతో సరిహద్దుని పంచుకోవడము లేదు?**

(a) కడప

(b) చిత్తూరు

(c) నెల్లూరు

(d) అనంతపురం

**Q34. ఈ క్రింది జిల్లాలలో ఏ జిల్లాని భూపరివేష్టిత జిల్లాగా పేర్కొంటారు?**

(a) అనంతపురం

(b) కర్నూలు

(c) కడప

(d) చిత్తూరు

**Q35. తమిళనాడుతో పొడవైన సరిహద్దుగా కలిగిన జిల్లా ఏది?**

(a) చిత్తూరు

(b) నెల్లూరు

(c) అనంతపురం

(d) కర్నూలు

**Q36. తమిళనాడుతో అత్యల్ప సరిహద్దుగా కలిగిన జిల్లా ఏది?**

(a) చిత్తూరు

(b) నెల్లూరు

(c) అనంతపురం

(d) కర్నూలు


**Q37. కర్ణాటకాతో పొడవైన సరిహద్దు కలిగి ఉన్న జిల్లా ఏది?**

(a) అనంతపురం

(b) కర్నూలు

(c) చిత్తూరు

(d) నెల్లూరు



**Q38. కర్ణాటకాతో అత్యల్ప సరిహద్దు ఉన్న జిల్లా ఏది?**

(a) అనంతపురం

(b) కర్నూలు

(c) చిత్తూరు

(d) నెల్లూరు

**Q39. అత్యదికంగా కడప జిల్లాకు ఎన్ని జిల్లాలతో సరిహద్దులు ఉన్నాయి?**

(a) 3

(b) 4

(c) 5

(d) 6

**Q40. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ఏ జిల్లాలోని మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటం తో వీటిని ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసారు?**

(a) కొత్తగూడెం

(b) ఖమ్మం

(c) మెదక్

(d) మహబూబ్ నగర్

**Q41. ఈ క్రింది వాటిలో కడప జిల్లాతో సరిహద్దుగా లేని జిల్లా ఏది?**

(a) అనంతపురం

(b) చిత్తూరు

(c) నెల్లూరు

(d) పైవేవి కాదు

**Q42. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల జిల్లాలోని కొన్ని మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటం తో వీటిని ఆంధ్రప్రదేశ్ లో ఏ జిల్లాలలో విలీనం చేసారు?**

(a) పశ్చిమగోదావరి

(b) తూర్పు గోదావరి

(c) పైవి రెండూ

(d) పైవేవి కాదు

**Q43. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల జిల్లాలోని ఎన్ని మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటం తో వీటిని ఆంధ్రప్రదేశ్ లో జిల్లాలలో విలీనం చేసారు?**

(a) 5

(b) 7

(c) 9

(d) 6

**Q44. ఈ క్రింది వాటిలో ఏ మండలాలు ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేయబడ్డాయి?**

1. వేలురుపాడు
2. కూనవరం
3. చింతూరు
4. కుక్కనూరు
5. వరరామచంద్రాపురం

(a) 1, 2 మరియు 3

(b) 2, 3 మరియు 4

(c) 3,4 మరియు 5

(d) 1,2,3,4 మరియు 5

**Q45. భౌతిక, సాంఘిక , ఆర్థిక స్థితి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ను ఎన్ని భాగాలుగా విభజించవచ్చు?**

(a) 2

(b) 3

(c) 4

(d) పైవేవి కాదు

**Q46. కోస్తా ప్రాంతంలో ఎన్ని జిల్లాలు ఉన్నాయి?**

(a) 7

(b) 8

(c) 9

(d) 4

**Q47. కోస్తా ఆంధ్ర ప్రాంత వైశాల్యం ఎన్ని చదరపు కిలో మీటర్లు?**

(a) 92,700

(b) 92,900

(c) 92,800

(d) 92,600

**Q48. దక్షిణ భారత దేశ ధాన్యాగారం (గ్రనారి ఆఫ్ డి సౌత్ ఇండియా ) గా ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?**

(a) కోస్తా ఆంధ్ర ప్రాంతం

(b) రాయలసీమ ప్రాంతం

(c) 1 మరియు 2 రెండూ

(d) పైవేవి కాదు

**Q49. రాయలసీమలో ఎన్ని జిల్లాలున్నాయి?**

(a) 7

(b) 8

(c) 9

(d) 4

**Q50. ఆంధ్రప్రదేశ్ తీర రేఖ పొడవు ఎన్ని కిలోమీటర్లు?**

(a) 1054

(b) 972

(c) 200

(d) 169



## 2. ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం

**Q1. ఆంధ్రప్రదేశ్ భూభాగాన్ని నైసర్గికంగా ఎన్ని భాగాలుగా విభజించారు?**

(a) 1

(b) 2

(c) 3

(d) 4

**Q2. సగటున పశ్చిమ పీఠభూమి ఎత్తు సముద్ర మట్టానికి ఎంత ఎత్తులో ఉంది ఈ క్రింది వాటిలో కనుగొనండి?**

(a) 150 మీటర్ల నుంచి 550 మీటర్ల వరకు ఉంటుంది

(b) 150 మీటర్ల నుంచి 750 మీటర్ల వరకు ఉంటుంది

(c) 150 మీటర్ల నుంచి 450 మీటర్ల వరకు ఉంటుంది

(d) 450 మీటర్ల నుంచి 750 మీటర్ల వరకు ఉంటుంది

**Q3. పశ్చిమ/పడమటి పీఠభూమి తెలంగాణా లోని ఎన్ని జిల్లాలలో విస్తరించి ఉంది?**

(a) తొమ్మిది

(b) పదకొండు

(c) ఎనిమిది

(d) పది

**Q4. పశ్చిమ/పడమటి పీఠభూమి ఎన్ని రకాల శిలలతో ఏర్పడింది?**

(a) 1

(b) 2

(c) 3

(d) 4

**Q5. ఈ క్రింది వాటిలో ఏవి అత్యంత ప్రాచీనమైన శిలలు?**

(a) కడప శిలలు

(b) ధార్వార్ శిలలు

(c) కర్నూలు శిలలు

(d) రాజమండ్రి శిలలు

**Q6. ధార్వార్ శిలల అవశేషాలను ఈ క్రింది వాటిలో ఏ శిలలు అంటారో గుర్తించండి ?**

(a) కడప శిలలు

(b) కర్నూల్ శిలలు

(c) రాజమండ్రి శిలలు

(d) పైవేవి కాదు

**Q7. సముద్రం ఉప్పొంగి ఈ క్రింది వాటిలో ఏ శిలలు ఏర్పడ్డాయో కనుగొనండి?**

(a) కడప శిలలు

(b) కర్నూల్ శిలలు

(c) రాజమండ్రి శిలలు

(d) పైవేవి కాదు

**Q8. రాజమండ్రి శిలలకు సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది సరైనదో కనుగొనండి?**

(a) ఇది వాయువ్యం నుంచి ఆగ్నేయం వైపునకు వాలి ఉంది.

(b) ఈ పీఠభూమిలో ఎక్కువ భాగాన్ని ఎర్రనేలలు ఆక్రమించాయి

(c) పైవి రెండు సరైనవే

(d) పైవేవి కాదు

**Q9. రాజమండ్రి శిలా పీఠభూమిలో లభించే ఖనిజాలను గుర్తించండి?**

(a) బొగ్గు

(b) మంగనిసు

(c) అభ్రకం

(d) పైవన్నీ

**Q10. రాజమండ్రి శిలల్లో ఇనుము ముఖ్యంగా ఏ జిల్లాలలో లభిస్తున్నాయి?**

(a) కడప

(b) కర్నూలు

(c) కృష్ణ

(d) పైవన్నీ

## సమాధానాలు

**S31. Ans.(b)**

**Sol.** తెలంగాణా రాష్ట్రం విడిపోవడం వల్ల మహారాష్ట్ర తో సరిహద్దును ఆంధ్రప్రదేశ్ కోల్పోయింది. పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలపడం వల్ల తెలంగాణా రాష్ట్రం ఒడిస్సా రాష్ట్ర సరిహద్దుని కోల్పోయింది. అలాగే తమిళనాడు తో కూడా సరిహద్దును కోల్పోయింది.

**S32. Ans.(c)**

**Sol.** పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలపడం వల్ల తెలంగాణా రాష్ట్రం ఒడిస్సా రాష్ట్ర సరిహద్దుని కోల్పోయింది. అలాగే తమిళనాడు తో కూడా సరిహద్దును కోల్పోయింది. తెలంగాణా రాష్ట్రం విడిపోవడం వల్ల మహారాష్ట్ర తో సరిహద్దును ఆంధ్రప్రదేశ్ కోల్పోయింది.

**S33. Ans.(a)**

**Sol.** కడప జిల్లాను మినహాయించి ఆంధ్రప్రదేశ్లోని మిగిలిన అన్ని జిల్లాలకు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. కావున కడప జిల్లాని భూపరివేష్ఠిత జిల్లాగా పేర్కొంటారు. పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలపడం వల్ల తెలంగాణా రాష్ట్రం ఒడిస్సా రాష్ట్ర సరిహద్దుని కోల్పోయింది. అలాగే తమిళనాడు తో కూడా సరిహద్దును కోల్పోయింది. తెలంగాణా రాష్ట్రం విడిపోవడం వల్ల మహారాష్ట్ర తో సరిహద్దును ఆంధ్రప్రదేశ్ కోల్పోయింది.

**S34. Ans.(c)**

**Sol.** కడప జిల్లాను మినహాయించి ఆంధ్రప్రదేశ్లోని మిగిలిన అన్ని జిల్లాలకు ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయి. కావున కడప జిల్లాని భూపరివేష్ఠిత జిల్లాగా పేర్కొంటారు.



**S35. Ans.(a)**

**Sol.** తమిళనాడుతో పొడవైన సరిహద్దుగా కలిగిన జిల్లా చిత్తూరు. తమిళనాడుతో అత్యల్ప సరిహద్దు ఉన్న జిల్లా నెల్లూరు.

**S36. Ans.(b)**

**Sol.** తమిళనాడుతో పొడవైన సరిహద్దుగా కలిగిన జిల్లా చిత్తూరు. తమిళనాడుతో అత్యల్ప సరిహద్దు ఉన్న జిల్లా నెల్లూరు.

**S37. Ans.(a)**

**Sol.** కర్ణాటకాతో పొడవైన సరిహద్దు కలిగి ఉన్న జిల్లా అనంతపురం, కర్ణాటకాతో అత్యల్ప సరిహద్దు ఉన్న జిల్లా కర్నూలు.

**S38. Ans.(b)**

**Sol.** కర్ణాటకాతో పొడవైన సరిహద్దు కలిగి ఉన్న జిల్లా అనంతపురం, కర్ణాటకాతో అత్యల్ప సరిహద్దు ఉన్న జిల్లా కర్నూలు.

**S39. Ans.(c)**

**Sol.** అత్యదికంగా కడప జిల్లాకు 5 జిల్లాలతో సరిహద్దులు ఉన్నాయి. అవి కార్నులు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు ప్రకాశం. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటంతో వీటిని పాస్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో విలీనం చేసారు.

**S40. Ans.(b)**

**Sol.** అత్యదికంగా కడప జిల్లాకు 5 జిల్లాలతో సరిహద్దులు ఉన్నాయి. అవి కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు ప్రకాశం. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటంతో వీటిని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో విలీనం చేసారు.

**S41. Ans.(d)**

**Sol.** కడప అత్యదికంగా 5 ఇతర జిల్లాలతో సరిహద్దుని పంచుకుంటుంది అవి 1. అనంతపురం 2.చిత్తూరు 3. నెల్లూరు 4. ప్రకాశం 5. కర్నూలు

**S42. Ans.(c)**

**Sol.** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటంతో వీటిని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో విలీనం చేసారు.

**S43. Ans.(b)**

**Sol.** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటంతో వీటిని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో విలీనం చేసారు. అవి 1. వేలురుపాడు 2.భూర్గంపాడు పాక్షికంగా (6 రెవెన్యూ గ్రామాలు, 4 పంచాయితీలు) 3. చింతూరు 4. కుక్కనూరు 5. వరరామచంద్రాపురం 6.కూనవరం 7.భద్రాచలం (70 రెవెన్యూ గ్రామాలు, 21 పంచాయితీలు)

**S44. Ans.(d)**

**Sol.** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండటంతో వీటిని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో విలీనం చేసారు. అవి 1. వేలురుపాడు 2.భూర్గంపాడు పాక్షికంగా (6 రెవెన్యూ గ్రామాలు, 4 పంచాయితీలు) 3. చింతూరు 4. కుక్కనూరు 5. వరరామచంద్రాపురం 6.కూనవరం 7.భద్రాచలం (70 రెవెన్యూ గ్రామాలు, 21 పంచాయితీలు).

**S45. Ans.(a)**

**Sol.** భౌతిక, సాంఘిక , ఆర్థిక స్థితి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ను 2 భాగాలుగా విభజించవచ్చు, అవి 1. కోస్తా ప్రాంతం 2. రాయలసీమ ప్రాంతం. కోస్తా ప్రాంతంలో 9 జిల్లాలు ఉన్నాయి. రాయలసీమలో 4 జిల్లాలు ఉన్నాయి.

**S46. Ans.(c)**

**Sol.** కోస్తా ప్రాంతంలో 9 జిల్లాలున్నాయి అవి 1.శ్రీకాకుళం, 2. విజయనగరం, 3.విశాఖపట్నం, 4. తూర్పుగోదావరి, 5.పశ్చిమ గోదావరి, 6.కృష్ణా, 7.గుంటూరు, 8. ప్రకాశం, 9.నెల్లూరు.

**S47. Ans.(b)**

**Sol.** కోస్తా ఆంధ్ర ప్రాంతం వైశాల్యం 92,900 చదరపు కిలో మీటర్లు. ఈ ప్రాంతంలో నాగావళి , వంశధార, గోదావరి, పెన్నా నదులు ఏర్పరిచిన సారవంతమైన డెల్టా మైదానలున్నాయి.రాష్ట్రంలో పండుతున్న ఆహార , వాణిజ్య పంటలు అత్యదికంగా ఈ ప్రాంతంలోనే పండుతున్నాయి

**S48. Ans.(a)**

**Sol.** ఆంధ్ర రాష్ట్రము లో పండుతున్న ఆఃర, వాణిజ్య పంటలు అత్యదికంగా ఈ ప్రాంతంలోనే పండుతున్నాయి. అందుకే కోస్త ప్రాంతాన్ని దక్షిణ భారత దేశ ధాన్యాగారం (గ్రనారి ఆఫ్ డి సౌత్ ఇండియా ) గా పిలుస్తారు. ఈ ప్రాంతం వాణిజ్య, రవాణా, వ్యవసాయ, పరిశ్రామిక రంగాల్లో రాయలసీమా ప్రాంతం కంటే అభివృద్ధి చెందింది.

**S49. Ans.(d)**

**Sol.** రాయలసీమలో 4 జిల్లాలున్నాయి. అవి 1.చిత్తూరు, 2. కడప, 3. అనంతపురం , కర్నూలు. రాయలసీమ వైశాల్యం 67,400 చదరపు కిలో మీటర్లు. పూర్వం నుండి కరువు కాటకాలకు ప్రసిద్ధి చెందింది. జనసాంద్రత అల్పమే.

శిలామయమైన నిస్సార మృత్తికలు, నిలకడలేని వర్షం ఈ ప్రాంతంలో కనిపిస్తాయి.

**S50. Ans.(b)**

**Sol.** భారతదేశంలో గుజరాత్ (1054) తరవాత రెండవ పొడవైన తీర రేఖ కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్ 972 కిలోమీటర్లు(605మైళ్ళు)తో తూర్పు తీరంలో పొడవైన తీరరేఖ కలిగిన రాష్ట్రం.




## 2. ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం

**S1. Ans.(c)**

**Sol.** ఆంధ్రప్రదేశ్ భూభాగాన్ని నైసర్గికంగా 3 భాగాలుగా విభజించారు. 1. పడమటి పీఠభూమి,2. తూర్పు కనుమలు,3. తీరమైదానాలు.

**S2. Ans.(b)**

**Sol.** పశ్చిమ/పడమటి పీఠభూమి తూర్పు కనుమలకు పశ్చిమంగా సువిశాలమైన పశ్చిమ పీఠభూమి ఉంది. రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలు ఇంచుమించు ఈ పీఠభూమిలోనే ఉన్నాయి. సగటున ఈ పీఠభూమి ఎత్తు సముద్ర మట్టానికి 150 మీటర్ల నుంచి 750 మీటర్ల వరకు ఉంటుంది.

**S3. Ans.(d)**

**Sol.** ఈ పీఠభూమి ఆదిలాబాద్లోని నిర్మల్ గుట్టల నుంచి దక్షిణాన అనంతపురంలోని మడకశిర గుట్టల వరకు వ్యాపించి ఉంది. ఈ పీఠభూమిలో తెలంగాణలోని పది జిల్లాలు విస్తరించి ఉండటం వల్ల దీనిని తెలంగాణ పీఠభూమి అని కూడా పిలుస్తారు.

**S4. Ans.(d)**

**Sol.** ఈ పీఠభూమి పడమర అగ్ని పర్వత సంబంధమైన ప్రాచీన కఠినశిలలతో నిర్మితమైనది. కోస్తా జిల్లాల పడమటి కొంతమేర తెలంగాణా / పడమటి పీఠభూమిలో అంతరాబాగాలుగా ఉన్నాయి. ఈ పీఠభూమి 4 శిలలతో ఏర్పడింది అవి ధార్వార్ శిలలు, కడప శిలలు, కర్నూలు శిలలు , రాజమండ్రి శిలలు.

**S5. Ans.(b)**

**Sol.** ధార్వార్ శిలలు అత్యంత ప్రాచినమైన శిలలు. విలువైన ఖనిజలకు ప్రసిద్ధి చెందినవి. ఈ ప్రాంతంలో ముఖ్యంగా బంగారం (చిత్తూరు), అభ్రకం (నెల్లూరు) లభిస్తాయి. కర్ణాటక లోని ధార్వార్ ప్రాంతం నుంచి చిత్తూరు సరిహద్దు వరకు ఈ శిలలు విస్తరించి ఉన్నాయి.

**S6. Ans.(a)**

**Sol.** క్రమక్షయ కారకాల వాళ్ళ 50 కోట్ల సంవత్సరాల క్రిందటి మిగిలిపోయిన ధార్వార్

శిలల అవశేషాలను "కడప శిలలు"అంటారు. ఈ ప్రాంతం (ఈ శిలల్లో) ఆస్బెస్టాస్ (రాతినార),మైకా, సున్నపురాయికి ప్రసిద్ధి.

**S7. Ans.(c)**

**Sol.** రాజమండ్రి శిలలు సముద్రం ఉప్పొంగి ఏర్పడిన శిలలు. పెట్రోలియం , సహజ వాయువు, ఖనిజలకి ప్రసిద్ధి.
ఈ పీఠభూమి ఉపరితలంగా కాకుండా ఎగుడు దిగుడు స్థలకృతులను కలిగి అనేక లోయలు, గుట్టలు లాంటి నిర్మాణాలలో ఉంటుంది.

**S8. Ans.(c)**

**Sol.** రాజమండ్రి శిలలు సముద్రం ఉప్పొంగి ఏర్పడిన శిలలు. ఈ పీఠభూమి ఉపరితలంగా కాకుండా ఎగుడు దిగుడు స్థలకృతులను కలిగి అనేక లోయలు, గుట్టలు లాంటి నిర్మాణాలలో ఉంటుంది. ఇది వాయువ్యం నుంచి ఆగ్నేయం వైపునకు వాలి ఉంది. ఈ పీఠభూమిలో ఎక్కువ భాగాన్ని ఎర్రనేలలు ఆక్రమించాయి.

**S9. Ans.(d)**

**Sol.** లావా శిలలు నుంఛి నల్లరేగడి భూములు ఆవిర్భవించాయి ఈ పితభుమిలో అనేక ఖనిజాలు లభిస్తున్నాయి అవి బొగ్గు, ఇనుము ,మంగనేసు, అభ్రకం, రాగి, ఆస్ బెస్టాస్, వజ్రాలు ముఖ్యంగా లభించే ఖనిజాలు

**S10. Ans.(d)**

**Sol.** ఇనుము: కడప, కర్నూలు, కృష్ణ.

